## కొండపోచమ్మ అమ్మవారి ఆదాయం రూ.4.36 లక్షలు

### దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవో రవికుమార్

**జగదేవ్‌పూర్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి హుండీ శుక్రవారం దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవో రవికుమార్, ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో రవికుమార్ మాట్లాడుతూ అమ్మవారికి భక్తులు గత మూడు నెలలుగా సమర్పించిన హుండీని లెక్కించగా రూ.4 లక్షల 36వేల 88 రూపాయలు వచ్చాయని, ఈ నగదును అమ్మవారి ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, ఆలయ డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, గడ్డం రాజు, నరేష్, ఆశయ్య, ఆలయ సిబ్బంది మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, అంజయ్య, యాదగిరి, ఆలయ పూజారులు తిరుపతి, లక్ష్మణ్, గోవర్ధన్, కొండయ్య, సిబ్బంది, హరిబాబు, సుధాకర్, చిన్నా, చందు, మాజీ ఆలయ చైర్మన్ లక్ష్మినరసింహారెడ్డి, పోలీసు సిబ్బంది, రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

## ఆశావహుల ఆశలు ఆవిరి..హైకోర్టు స్టేతో నిరాశలో అభ్యర్థులు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన స్టే ఆశావహుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎప్పటికైనా నేను నా ఊరికి సర్పంచ్ కావాలని కొందరు..నేను ఎంపీటీసీగా గెలిచి అన్ని అనుకూలిస్తే ఎంపీపీని కావాలని మరికొందరు.. ఇంకొందరు అయితే ఎప్పటికైనా మా మండలానికి జెడ్పీటీసీ కావాలని కలలు కంటే.. మరికొందరు కనీసం మా గ్రామానికి వార్డు మెంబరు అయినా చాలు అనుకున్నారు. ఎన్నికల సంఘం రిజర్వేషన్లు ప్రకటించడంతో కొంతమంది నిరాశకు గురికాగా, మరికొంతమంది రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రావడంతో ఇక పదవులు తమకు దక్కినట్లేనని సంబుర పడ్డారు. గురువారం నుంచి నామినేషన్లు అనగానే.. ఆశావహులంతా ఊహల పల్లకిలో విహరించారు. ఇప్పటికే పెద్దఎత్తున ఖర్చులు చేశాం, అందరినీ కలిశాం.. హామీలు కూడా ఇచ్చాం.. ఇక విజయం నాదేనని నామినేషన్లు వేయడానికి సిద్ధమయ్యారు. ఈ తరుణంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆశావహుల ఆశలపై నీళ్ల చల్లినట్లైంది. ఇన్నాళ్లు ఖర్చు పెట్టాం.. అందరిని ఒప్పించుకున్నాం.. కానీ తర్వాత రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో.. రావోనని ఆందోళన చెందుతున్నారు.




మాట్లాడుతున్న మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్

## సోషల్ మీడియా శృతిమించితే అనర్థాలే

### జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్

**జోగిపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థులు అవసరానికి మించి సోషల్ మీడియాను వాడుతూ ఉండటం వల్ల అనర్థాలు ఏర్పడుతున్నాయని జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు.శుక్రవారం అందోలులోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ శారీరక ఆరోగ్యం ఎంత అవసరమో, మానసిక ఆరోగ్యం అంతే అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి అవసరమైన మానసిక దృఢత్వాన్ని సాధించాలని, అందుకోసమే ఏవిషయమైనా ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇకపోతే ప్రస్తుత సమాజంలో కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఫోక్సో చట్టంతోపాటు విద్యార్థులకు ఉపయోగపడే పలు చట్టాలను ఆయన వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు ఇప్పటినుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని అందుకు తగ్గట్లుగా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నర్సింలు, మల్లేశం,లీగల్ సర్వీస్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇవ్వండి

### టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు



మాట్లాడుతున్న టీజీఓ అధ్యక్ష కార్యదర్శులు.

**పాపన్నపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ఉద్యోగులకు 42 శాతం ఫిట్‌మెంట్‌తోపాటు, రెండు డిఎలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. అలాగే, నెల నెలా చెల్లిస్తామన్న రూ.700 కోట్ల బకాయిల వివరాలు తెలపాలన్నారు. లక్షలాది మంది ఉద్యోగుల అసంతృప్తి ఆగ్రహంగా మారకుండా చూడాలంటూ ఏలూరి శ్రీనివాస్‌రావు ప్రభుత్వానికి సూచించారు. శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల్లో జరిగిన టీజీఓ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని తాము 42 శాతం ఫిట్ మెంట్ మాత్రమే అడుగు తున్నామన్నారు. పదహారున్నర ఏళ్లలో తాము ఇప్పటికే మూడు పీఆర్సీలు కోల్పోయామని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం 5 డీఏలు ఉద్యోగులకు బాకీ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం మేరకు 1 డీఏ ఇచ్చారని, మరో డీఏను నవంబర్లో ఇస్తామన్నారని చెప్పారు.ఇప్పుడు మరో డీఏ ఇచ్చి, మొత్తం రెండు డీఏలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.నెల నెల బకాయిల నిమిత్తం రూ. 700 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారన్నారు. అయితే అంత మొత్తం విడుదల చేస్తున్నట్లు తమకు అనిపించడం లేదన్నారు. దేనికి ఎంత మొత్తం విడుదల చేస్తున్నారో వివరంగా తెలపాలని డిమాండ్ చేశారు. పింఛన్‌దారులకు బకాయిలు రాక, వారి పిల్లల పెళ్లిల్లు చేయలేక పోతున్నారని చెప్పారు. మరి కొంత మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. ఇహెచ్‌ఎస్ లేక ఖరీదైన వైద్యం చేయించుకోలేక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీల ద్వార ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంత మంది కలెక్టర్లు ఉద్యోగస్తులను కావాలని ఇబ్బంది పెడుతున్నారని, వారి విషయంలో ప్రభుత్వం స్పందించాలని కోరారు. వారి వేధింపులు ఇలాగే కొనసాగితే కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ మాట్లాడుతు ఏడుపాయల్లో జరిగిన కార్యవర్గ సమావేశంలో 13 తీర్మాణాలు ఆమోదించామన్నారు. ఇరిగేషన్ శాఖలో రీఅపాయింట్మెంట్ లు చేస్తున్నట్లు తెలుస్తుందని, వాటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం ప్రకారం నెలకు విడుదల చేస్తామన్న రూ.700 కోట్ల వివరాలు తమకు తెలపాలని కోరారు.కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యాం,కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జగన్మోహన్‌రావు, సహదేవ్, రామక్రిష్ణాగౌడ్, నరహరి రావు, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఏ.విఠల్,ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎస్టీఓ శ్రీనివాస్, సుధాకర్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణం

### పట్టించుకోని అధికారులు

**అమీన్‌పూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ పట్టణ పరిధిలో అక్రమ నిర్మాణాలతో ఊపందుకుంది. సమస్యను రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు గుర్తించినా చర్యలు తీసుకోవడంలేదు. అమీన్‌పూర్ పట్టణంలోని సృజన లక్ష్మీనగర్ కాలనీకి ఆనుకొని ఉన్న నక్కవాగు బఫర్ జోన్‌లో కొంతకాలంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. సమస్యను అధికారులకు స్పష్టంగా గుర్తించిన ఏ చర్య తీసుకోవడం లేదు. ఇప్పటికే అనేకచోట్ల నిర్మాణాలు బఫర్ లో ఉండగా తాజాగా నిర్మాణాలు జరుగుతున్నాయి. రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అమీన్‌పూర్ పట్టణంలో అక్రమ నిర్మాణం

# నేషనల్ హైవే పనుల్లో వేగం పెంచాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
నేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి పనుల్లో వేగం పెంచాలని బస్వాపూర్, పందిల్ల వద్ద భూ సేకరణ రెవెన్యూ అధికారులు అందిస్తారని నిర్ణీత కాలవ్యవధి లోపు పూర్తిచేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.హుస్నాబాద్ మున్సిపాలిటీలో శుక్రవారం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆర్డీఓ రామ్మూర్తితో కలిసి ఆయా మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్అండ్‌బి హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ పనులలో ఎలక్ట్రికల్‌లైన్ షిఫ్టింగ్, ట్రీ కటింగ్‌లో వేగం పెంచాలన్నారు. కోహెడ నుంచి సముద్రాల రోడ్ నిర్మాణం పూర్తి రోడ్ సేఫ్టీ మెథడ్స్, సైన్ బోర్డులు సైతం పెట్టాలన్నారు. అంతక్కపేట నుంచి కొత్తకొండ రోడ్ పనులు, న్యాక్ బిల్డింగ్ కోసం రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీర్ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు.

పంచాయతీరాజ్ ఇంజనీర్‌శాఖ లో గ్రామ పంచాయతీ భవనలు ఇతర తదితర అభి వృద్ధి పనులకు రెవెన్యూ అధికారులు భూ సేకరణ చేసి ఇంజనీరింగ్ అధికారులకు అందజేయాలన్నారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జంక్షన్ల అభివృద్ధి, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పులలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వంద శాతం గ్రౌండింగ్ కావాలన్నారు. నిర్మాణంలో ఉన్న పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.

వ్యవసాయ అధికారులు అయిల్ ఫాం సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు. అయిల్‌ఫాం సాగు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాల న్నారు. మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం పూర్తి చేయాలన్నారు.

### విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పట్టడం లేదని ప్రిన్సిపల్‌పై కలెక్టర్ ఆగ్రహం

**హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
పిల్లలకు పచ్చి పూలును పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా అంటూ వంట సిబ్బందిపై జిల్లా కలెక్టర్ కె.హైమావతి తీవ్ర అగ్రహం వ్యక్తంచేశారు. మండల పరిధిలోని పందిల్ల స్టేజీ వద్దగల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా అని ప్రిన్సిపల్‌పై మండిపడ్డారు. పిల్లలకు మెనూ ప్రకారం పెట్టడం లేదని యాక్షన్ తీసుకోవాలని డీఈఓను ఫోన్ ద్వారా అదేశించారు. కూరగాయలు దొరకడం లేదని సాకులు చెబితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజనం పథకం ఉద్దేశమన్నారు. అనంతరం పందిళ్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాని ఆమె తనిఖీ చేశారు. అంగన్‌వాడీలో పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాలింతలకు అందించే బాలామృతం ఇతర సరుకులను తనిఖీ చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాకానాను ఆమె తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

# త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు

### రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజనీర్ నరసింహచారి, మెదక్ జిల్లా డిఈవో రాధాకృష్ణ

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
త్వరలోనే రామాయంపేటలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర ఇంటిగ్రే టెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజ నీర్ నరసింహచారి, మెదక్‌జిల్లా డిఈవో రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రామాయంపేట జాతీయ రహదారి 1421 సర్వేనెంబర్‌ను పరిశీలించారు. రామాయపేటలోని అన్నివర్గాల విద్యార్థులకు అనుకూలంగా ఉండేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తుందని అన్నారు. ఈపాఠశాలతో ఎంతోమంది పిల్లలు విద్యావంతులు కావచ్చు అన్నారు. రూ.200 కోట్లతో నిర్మాణం చేపట్టే ఈపాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించడం జరుగుతున్నదన్నారు. ఈ పాఠశాలలో ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ అడ్మిషన్ తీసుకోవచ్చు అన్నారు. ఈనెలాఖరులో వీటిపనులను చేపడతామని అన్నారు. పాఠశాలలో 2500మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈపాఠశాలను సమగ్రవంతంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్మాణంచేయడం జరుగుతుందన్నారు. విశాలమైన ఈప్రాంతంలో 1421 సర్వేనెంబర్‌లో 20 ఎకరాల స్థలాన్ని రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం సేకరణ చేయడమే కాకుండా ఇప్పటివరకు పూర్తి సర్వే జరిగిందన్నారు. రామాయంపేట పట్టణ శివారులో ఉన్న కెసిఆర్‌కాలనీవాసులతో చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లావిద్యాధికారి రాధాకిషన్ రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి, ఆర్ఐ గౌస్, కెసిఆర్ కాలనీవాసులు తదితరులున్నారు.



రెసిడెన్షియల్ స్కూల్ ప్లాన్ పరిశీలిస్తున్న అధికారులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### నాబార్డు డిడిఎం కృష్ణ తేజ

**చిలిపిచెడ్, అక్టోబరు 10 ప్రభాతవార్త**
రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీడీఎం కృష్ణ తేజ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో నాబార్డు రైతు ఉత్పత్తుల సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షుడు యాషిన్‌తో కలిసి నాబార్డు డీడీఎం కృష్ణ తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు.ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. తూకం వేసిన వెంటనే రైతులకు తమ బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇంచార్జ్‌కు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు.

ఏ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం వరి ధాన్యంకు బోనస్ 500 రూపాయలు ఇస్తారని డీడీఎం కృష్ణ తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిత, ఎఫ్పీఓ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల హల్‌చల్

### ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు.. షాపులో పనిచేస్తున్న యువకుడిపై దాడిచేసిన కానిస్టేబుల్

**గజ్వేల్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సురేష్ సిబ్బందితో కలిసి శుక్రవారం హల్‌చల్ చేశారు. పట్టణంలోని వరలక్ష్మి ఫర్టిలైజర్ షాపులో పత్తి పంటకు వినియోగించే నకిలీ మందును విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు సివిల్‌లో వచ్చి పత్తి పంట ఎదుగుదల, దోమ నివారణ, ముడత రాకుండా వినియోగించే లాకోస్-టిఇ మందును రూ.800 కొనుగోలుచేశారు. కొనుగోలు చేసిన మందు నకిలీది అనే అనుమానంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు షాపుపై దాడి నిర్వహించి సోదా చేస్తున్న క్రమంలో ఫర్టిలైజర్ షాపులో పనిచేస్తున్న గజ్వేల్ మండలం ఆరెపల్లికి చెందిన భరత్ అనే యువకుడిపై టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ నర్సింలు విచక్షణారహితంగా దాడిచేసి అసభ్యంగా తిట్టాడు. అక్కడే ఉన్న వరలక్ష్మి రైతు సేవాకేంద్రం డీలర్ కృష్ణ మీరు టాస్క్‌ఫోర్స్ పోలీసులేనా, మీకు ఏ అథారిటీ ఉంది, మా వ్యవసాయాధికారికి సమాచారం అందించారా అని అడగడంతో అతనిపై సైతం అసభ్యంగా తిడుతూ షాపులో తనిఖీలు నిర్వహిం చారు. విషయం తెలుసుకున్న స్థానిక ఫర్టిలైజర్ డీలర్లు వరలక్ష్మి ఫర్టిలైజర్ షాపు వద్దకు వచ్చి షాపులో పనిచేస్తున్న యువకునిపై దాడి చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు, డీలర్లకు మధ్య జరిగిన మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఏ ఫర్టిలైజర్ షాపులో అయినా నకిలీ మందులు అమ్మితే మాపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడులు చేయడం ఏమిటని డీలర్లు అంతా ఏకమై ఆందోళన చేపట్టారు. ఏ అధికారి తనిఖీకి వచ్చినా సంబంధిత వ్యవసాయాధికారులకు సమాచారం ఇస్తారని, ఇలా అకస్మికంగా తనిఖీలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గజ్వేల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు నిత్యం సేవ చేస్తామని, రైతుతో సైతం టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ దుర్భాషలాడారన్నారు. అక్కడే ఉన్న వ్యవసాయాధికారి నాగరాజు మాట్లాడుతూ ఏదైనా తనిఖీలు నిర్వహించే సమయంలో తమదృష్టికి తీసుకువస్తే బాగుండేదన్నారు. విషయం తెలుసుకున్న సిఐ రవికుమార్ డీలర్లకు నచ్చజెప్పారు. ఇదిలా ఉండగా ఫర్టిలైజర్ షాపులో ఉన్న 33 లాకోస్-టిఇ మందు డబ్బాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ నర్సింలుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీలర్లు

**టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి**
**జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్**
గజ్వేల్‌పట్టణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులతో హల్‌చల్ చేసి యువకునిపై దాడి చేయడం సరైందికాదని జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్ తీవ్రంగా ఖండించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఫర్టిలైజర్స్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయడమే కాకుండా షాపులో పనిచేస్తున్న యువకున్ని విచక్షణారహితంగా కొట్టడం మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. యువకునిపై దాడిచేసిన టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసే వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్స్ డీలర్లు అందరం ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ప్రజలను కాపాడాల్సింది పోలీసులేనని, పోలీసులే ఇలా ప్రవర్తిస్తే ఇంకా ఎవరికి చెప్పుకోవాలని అన్నారు. ఆందోళన చేసిన వారిలో గజ్వేల్ పట్టణ ఫర్టిలైజర్స్ అధ్యక్షుడు కర్రోళ్ల సత్యం, డీలర్లు కనకయ్య, స్వామి, జార్జ్ రెడ్డి, కాంతారావు, భూపతి,మల్లేశం, చంద్రం, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.



భవానిమాత ఆలయంలో వివరాలు సేకరిస్తున్న సిఐ, ఎస్ఐలు

## భవాని మాత ఆలయంలో చోరీ

### -ఆలయాన్ని సందర్శించిన సిఐ, ఎస్ఐ

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలం ఖాంజమాల్‌పూర్(భవనమ్మపల్లె) గ్రామంలోని భవాని మాత ఆలయంలో హుండీ చోరీకి గురైంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం...దసరా పర్వదినాలను పురస్కరించుకుని జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలతోపాటు కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడిలో భాగంగా హుండీలో నగదును చెల్లించుకున్నారు. ఆలయ హుండీలో 10 లక్షలకుపైగా విలువైన నగనట్రాలను గుర్తు తెలియని దుండగులు గురువారం పగలగొట్టి నగదును తస్కరించి హుండీని ఆలయ పరిసరాల్లోని చెత్తకుప్పలో పడేసి పారిపోయారన్నారు. చోరీకి గురైన ఆలయాన్ని శుక్రవారం సిఐ శివలింగం, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి పరిశీలించి వివరాలను సేకరించి క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. ఇదిలా ఉండగా కొన్ని నెలల క్రితం ఆలయ పరిసరాల్లోని సిసి కెమెరాల ధ్వంసం అయిన విషయంలో ఆలయ నిర్వాహకులు, అర్చకుల మధ్య గొడవలు చోటు చేసుకున్నట్లు, ఈ విషయమై కేసు నమోదైనట్లు తెలుస్తోంది. పోలీసులు పలు కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## మంజీరా నదిలో దూకి యువకుడి ఆత్మహత్య

**చౌటకూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన బుడోల్ల మల్లేశం(40) కుటుంబ కలహాలతో మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... బుడోల్ల మల్లేశంకు 8 సంవత్సరాల క్రితం వివాహం అయింది. కుటుంబ కలహాలతో భార్య పుట్టింటికి వెళ్లి పోవడంతో వారం రోజులుగా రెండవ వివాహం జరిపించాలంటూ సోదరుడు బుడోల్ల మొగులయ్య, స్నేహితులతో మొరపెట్టుకున్నాడు. దీపావళి పండగ తర్వాత పెళ్లి విషయాన్ని ఆలోచిస్తామంటూ సోదరుడు, స్నేహితులు చెప్పినా వినకుండా మానసికంగా అవస్థలు పడుతూ వచ్చాడు. బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి గ్రామ శివారులోని మంజీర నది వంతెన వద్ద ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గ్రామస్థులు గమనించారు. గ్రామస్థులు ఎవరూ అటుగా కనపడకపోవడంతో తన చెప్పులు, రుమాలు, ఫోను వంతెనపై ఉంచి నదిలో దూకి గల్లంతయ్యాడు. మల్లేశం సోదరుడు మొగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన్ వివరించారు.

## మున్సిపల్ కార్మికుడి ఆత్మహత్య

**న్యాల్‌కల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామానికి చెందిన మచ్కూరి పవన్(19) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ పేర్కొన్నారు. వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి స్పృహతప్పి పడిపోవడంతో గుర్తించిన గ్రామస్థులు ద్విచక్ర వాహనంపై కర్ణాటకలోని బీదర్ పట్టణానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తల్లి మచ్కూరి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ వివరించారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**పాపన్నపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలోని పొడ్చన్‌పల్లి తండాలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... తండాకు చెందిన కేతావత్ విజయ్‌కుమార్(32) మార్కెటింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా రెండు రోజులుగా దిగులుగా ఉంటున్నాడు. పనినిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు పలుమార్లు ఫోన్‌చేసినా స్పందించ లేదు. దీంతో చుట్టుపక్కల వెతికారు. శుక్రవారం ఉదయం వెతుకుతుండగా తండా సమీపంలో అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్‌జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి రామ్లు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు




వివరాలు తెలుపుతున్న సిఐ శ్రీను

**చేర్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** గంజాయి తాగుతూ, అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం చేర్యాల సిఐ శ్రీను కథనం ప్రకారం... మద్దూరు మండలం ఉప్పరంగూడా గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగుతూ, అమ్ముతున్నారన్నా సమాచారం సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్, మద్దూరు పోలీసులకు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు నిర్వహించారు. దాడుల్లో జనగామ జిల్లా, నర్మెట మండలం, అమ్మాపూర్ గ్రామానికి చెందిన పండ్ల ప్రణయ్, వడ్లకొండకు చెందిన గడ్డం పువన్, మద్దూరు మండలం, వల్లంపట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్ పట్టుబడ్డారు.వారినుంచి 123 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, ఒకబైక్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో మద్దూరు ఎస్సై,సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ దినకర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలోని 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రంతో పాటు మాందాపూర్, శాలిపేట, గవ్వలపల్లి, సూరారం, మడూర్, ధర్మల్లి విద్యుత్ కేంద్రాలలో పరిధిలోని గ్రామాలలో శని, ఆదివారాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని, విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ట్రాన్స్‌కో ఎఇ దినకర్‌బాబు కోరారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**-మండల వైద్యాధికారి మధుకర్**

**గుమ్మడిదల, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం తేదీ 12.10.2025 న గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఇందుకుగాను మండలస్థాయి అధికారుల సమావేశం శుక్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి స్థానిక ఎంపిడిఓ ఉమా దేవి, మండలవైద్యాధికారి మధుకర్ పాల్గొనిమాట్లాడుతూ మండల మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డులగ్రామ పంచాయతీలలోని పసిపిల్లలు అప్పుడే పుట్టినది మొదలుకొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరుగుతుందని దానికి అందరూ సహకరించి తమ పిల్లలకు పోలియోచుక్కలు వేయించి నిండు జీవితాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యూష, వెలుగు కోఆర్డినేటర్ కృష్ణ, రాములు గుమ్మడిదల మున్సిపాలిటీ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిహెచ్ఓ శ్రీనివాస్, సూపర్వైజర్లు వణకుమారి, శ్రీలక్ష్మి ,ఎఎన్ఎంలు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠినచర్యలు



సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

**జోగిపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌వాడితే భారీ జరిమాన విధించటం జరుగుతుందని మున్సిపల్ అధికారులు వ్యాపారస్థులకు తెలియచేశారు. అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు జోగిపేటలోని వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని సూచించారు. ఇకముందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే మాత్రం మున్సిపల్‌చట్టం ప్రకారం కఠినచర్యలు చేపట్టంతోపాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## మహిళలు ఒంటరిగా తిరగవద్దు

**-గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలి**
**-గజ్వేల్ ఎస్ఐ ప్రేమ్‌దీప్**



కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రేమ్‌దీప్

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
నిర్మానుష్య ప్రదేశాలలో మహిళలు ఒంటరిగా తిరగవద్దని, ఈమధ్య కాలంలో చైన్‌స్నాచింగ్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని గజ్వేల్ ఎస్ఐ ప్రేమ్‌దీప్ సూచించారు. గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో గురువారంరాత్రి పోలీసుకళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ ప్రేమ్‌దీప్ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలునడపాలని, మద్యంసేవించి వాహనాలు నడుపవద్దన్నారు. యువత పెడదారిపట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలు మంత్రాలు, తంత్రాలు అంటూ మూఢనమ్మకాలను జోలికిపోవద్దన్నారు. ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే పెద్దలసమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం సిద్దిపేట పోలీస్‌కళాబృందం సభ్యులు మూఢ నమ్మకాలు, చేతబడులు, రోడ్డుప్రమాదాలు, గంజాయి, ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృందంసభ్యులు బాలు, రాజు, తిరుమల, శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, రత్నం, శ్రీనివాస్, సిద్ధులు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు



సంగారెడ్డి సమీపంలోని ఇర్ఫాని దర్గా

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 11 నుండి రెండురోజుల పాటు జరుగనున్నాయని నిర్వాహకులు పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ఈ ఉత్సవాలకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు ఇతరరాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ శనివారం సంగారెడ్డిలోని జామా మస్జిద్ నుండి సాయంత్రం గంధం ఊరేగింపు, గంధారాధన, రాత్రి ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు. ఈ ముషాయిరా కార్యక్రమంలో ప్రముఖకవులు పాల్గొంటారని తెలిపారు. రెండవరోజు దీపారాధన, ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండురోజులపాటు జరిగే ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు భోజన సదుపాయాలు ఉన్నాయని అన్నారు.

## రసాయనశాస్త్రంలో కెవి.గిరిజకు పిహెచ్‌డి

**పటాన్‌చెరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కెవి.గిరిజ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఫోటో ల్యూమినిసెన్స్ అధ్యయనాలు, జీవసంబంధ కార్యకలాపాల కోసం అరుదైన భూమి డోప్డ్ నానోఫాస్ఫర్ పదార్థాల హైడ్రోథర్మల్ సంశ్లేషణ, లక్షణంపై అధ్యయనం చేసి, సిద్ధాంతవ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పివి.నాగేంద్రకుమార్ శుక్రవారం ఈవిషయాన్ని వెల్లడించారు. ఆమె పరిశోధనలు బయోఇమేజింగ్, వైద్యంలో వినియోగానికి పదార్థాల సామర్థ్యాన్ని నొక్కిచెబుతున్నాయని తెలియజేశారు. డాక్టర్ గిరిజ సిద్ధాంతవ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియాబేగం, పలువిభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# ఓటు చోరీతో అధికారం చేపట్టిన బిజెపి

**-ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో శుక్రవారం భారతదేశంలో బిజెపి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అయితే బలంగా ఉందో ఆప్రాంతాల్లో బిజెపి పార్టీ ఓటు చోరీకి పాల్పడిందని ఎమ్మెల్యే విమర్శించారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓటు చోరీ, బిజెపిపార్టీ చేస్తున్న మోసాలు గ్రామగ్రామానికి చేరాలన్న ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డంపెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి గద్దెనెక్కిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నంబర్‌తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని, ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని ఎమ్మెల్యే అన్నారు. నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్‌రావు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ పదివేల ఓట్లను తొలగించి ఉప ఎన్నికల్లో విజయం సాధించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ సంతకాలను అక్టోబర్ 15 లోపల ఎఐసిసి కేంద్రానికి పంపాలని కావున గ్రామగ్రామంలో ప్రతి వార్డులలో సంతక సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ పట్టణ ముఖ్యనాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, బిసి సెల్, ఎస్సి సెల్, ఎస్సి సెల్, మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంతక సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నీటి సమస్య పరిష్కరించాలి

**-మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన ఆవుల రాజిరెడ్డి**



మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గ నీటిసమస్యను పరిష్కరించాలని కోరుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాల నేపథ్యంలో సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరానదీతీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్‌భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఈనేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరిజలాలను కోమటిబండ ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా శివ్వంపేట సంప్‌కు మళ్లించి, నియోజకవర్గానికి తక్షణమే నీటి సరఫరా ప్రారంభించాలని మంత్రిని కోరారు. మంత్రి వెంటనే స్పందించి, మూడు నుండి నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేసేందుకు కావలసిన చర్యలుతీసుకోవాలని ఇంజనీర్ ఇన్‌చీఫ్ కృపాకర్‌రెడ్డికి ఆదేశాలు జారీచేశారు. త్వరలోనే నీటిసమస్య తీరనుందని ఆవుల రాజిరెడ్డి తెలిపారు.

## బిసిల రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ విఫలం చెందింది

**-మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి బిసి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్ కల్పించడంలో విఫలం చెందిందని బిజెపి మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని బిజెపిపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ స్థానికసంస్థల ఎన్నికల్లో బిసిల ఓట్లు దండుకోవడానికి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల నాటకం ఆడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలంటే భయంపుట్టుకొస్తుందన్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి బాదే బాలరాజ్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**-మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్**

**నర్సాపూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని జీవోలను అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బిసి ప్రజలను మోసం చేసిందని మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన నర్సాపూర్లో విలేకరులతో మాట్లాడుతూ జీవో అమలు చేస్తే కోర్టులు కొట్టివేస్తాయని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసంచేసిందని అన్నారు. కేసు వేసింది రెడ్డి సామాజిక వర్గమే అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధిచెప్పాలి

**-మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**




బాకీ కార్డును విడుదలచేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి విడుదలచేశారు. ఈసందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. హౌస్ అరెస్టులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని, ఎన్ని అరెస్టులు చేసినా, కేసులు పెట్టినా, కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని ఈసందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్యరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, ఆర్కె శ్రీనివాస్, విశ్వం, మాయ. మల్లేశం, కో-కన్వీనర్లు గడ్డమీద కృష్ణగౌడ్, లింగారెడ్డి, హవేలీఘన్పూర్ మండలపార్టీ అధ్యక్షులు ఎం.అంజాగౌడ్, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆంజనేయులు, నాయకులు ప్రభురెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్‌రెడ్డి, ఇస్మాయిల్, బట్టి, ఉదయ్, సాంబశివరావు, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి నారాయణ, ప్రభాకర్, రాములు, బాలయ్య, మోహన్, మండల నాయకులు మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.

## సకాలంలో వేతనాలు చెల్లించాలి

**-ప్రభుత్వాసుపత్రి ఎదుట వైద్యులు, సిబ్బంది ఆందోళన**



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న వైద్యులు, సిబ్బంది

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది శుక్రవారం వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా తమకు చెల్లించాల్సిన వేతనాలు ఆలస్యంగా ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని పేర్కొన్నారు. తమకు వచ్చే వేతనాలతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, వేతనాలు ఆలస్యం కావడం వల్ల నిత్యావసర సరుకులు సైతం కొనలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూపరాణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు ఉమ, ఉస్మా, జగదాంబ, వకుల, వీణ, రోజ్లిన్, నర్సింగ్ ఆఫీసర్లు రజిత, షాహీన్, స్వాతి, గౌతమ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మమ్మ, ఫార్మసిస్టులు హెప్సిబా, శశిప్రియ, సువర్ణ, ల్యాబ్ టెక్నిషియన్లు రచన, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

**-నర్సాపూర్ వ్యవసాయశాఖ ఎడిఎ సంధ్యారాణి**



ఆయిల్‌పామ్ పంటలో మొక్కలను నాటె పద్ధతిని పరిశీలిస్తున్న ఎడిఎ సంధ్యారాణి తదితరులు

**నర్సాపూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ఆయిల్‌పాం సాగు చేయడంతో రైతులకు మంచి రాబడి వచ్చి అభివృద్ధి చెందుతారని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఎడిఎ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్పూర్ గ్రామంలో పోతురాజు ప్రసాద్‌రావు అనే రైతు తనకున్న 4 ఎకరాల 20 గుంటల పంటభూమిలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ పంటను పరిశీలించిన అనంతరం ఎడిఎ సంధ్యారాణి మాట్లాడుతూ ఈ పంట సాగులో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 200 రూపాయలు ఉన్న ఆయిల్‌పామ్ మొక్కను కేవలం 20 రూపాయలకే అందిస్తుందన్నారు. అంతేగాక ఈ ఆయిల్‌పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు 100 సబ్సిడీ ఇస్తుండగా సామాన్య రైతులకు 90 శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక రైతు ఆయిల్‌పామ్ సాగుపై మొగ్గుచూపాలని ఎడిఎ సంధ్యారాణి సూచించారు. కార్యక్రమంలో నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణితోపాటు ఆయిల్‌పామ్స్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్, ఎఈఓ దుర్గాప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**-మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి**

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
జిల్లాలోని మునిపల్లి, కోహీర్, ఝరాసంగం జహీరాబాద్, మొగుడంపల్లి కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటి, పటాన్‌చెరు మండలాలకు రెండురోజులపాటు మిషన్‌భగీరథ నీటిసరఫరాను మరమ్మతుల కారణంగా నిలిపివేస్తున్నట్లు మిషన్‌భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగూరు ఆనకట్టవద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100ఎంఎల్‌డి నీటిశుద్ధి కర్మాగారంలో అత్యవసర మరమ్మతులు చేపడుతున్నందున శనివారంమధ్యాహ్నం 12గంటలనుంచి ఆదివారంసాయంత్రం 8గంటల వరకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. ఆయా మండలాల ప్రజలు తమ అవసరాల కోసం ముందస్తుగానే నీటిని నిల్వ చేసుకోవాలని, మిషన్ భగీరథ సిబ్బందికి తమ వంతు సహకరించాలని ఈఈ విజయలక్ష్మి వినతిచేశారు.

## ములుగు అభివృద్ధిలో బాలమ్మది కీలకపాత్ర

**-ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**



బాలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ములుగు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే చిరస్థాయిగా నిలుస్తాయని, ములుగు అభివృద్ధిలో మాజీసర్పంచ్ చింతకింది బాలమ్మ కీలకపాత్ర ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ జహంగీర్, బిఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి జుబేర్‌పాషాలు అన్నారు. శుక్రవారం మాజీసర్పంచ్ చింతకింది బాలమ్మ 16వ వర్ధంతి సందర్భంగా ములుగులోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఎంసిచైర్మన్ విజయమోహన్, వైస్‌చైర్మన్ ప్రభాకర్ గుప్తా, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడివో మేరి స్వర్ణకుమారి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ నరేష్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి అర్జున్‌గౌడ్, వివిధపార్టీలనాయకులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్‌రెడ్డి, రాజు, నర్సింలు, శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్, కనకయ్య, రాములు, బాలు, లక్ష్మణ్, హనుమంతరెడ్డి, కుమార్, నాగేష్, చందు, శ్రీరామ్, రాజు, శివరాములు, పోచయ్య, యాదగిరి, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తలారి లక్ష్మణ్‌కు నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**చౌటకూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
5 సంవత్సరాల క్రితం చెట్టుపై నుంచి పడి మంచానికి పరిమితమైన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన తలారి లక్ష్మణ్ (34) గురువారం కానరానిలోకాలకు చేరిపోయాడు. లక్ష్మణ్ మృతిచెందినట్లు తెలుసుకున్న బిజెపి జడ్పిటిసి అభ్యర్థి చంటి దేవిక, బిజెపి నాయకులు చంటి ప్రభు, గ్రామస్థులు అనిల్, కిరణ్, మండల నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మోహన్‌ముదిరాజ్, రాజుమాస్టర్, ప్రవీణ్‌రెడ్డిలు లక్ష్మణ్ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం నూరిపోశారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలి

**-సిడిపిఓ సరిత**




కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరిత

**ములుగు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
గర్భిణీ స్త్రీలు శరీరానికి అవసరమైన పోషక ఆహారాన్ని తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సిడిపిఓ సరిత, పోషణ అభియాన్ గజ్వేల్ బ్లాక్ కో-ఆర్డినేటర్ పి.కిరణ్‌లు తెలిపారు. మండలకేంద్రమైన ములుగులో పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ సరిత, పోషణ అభియాన్ గజ్వేల్ బ్లాక్ కో-ఆర్డినేటర్ కిరణ్, మండలవిద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని పిల్లలకు, పెద్దలకు పోషణలోపం లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పోషణమాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, వెంకటరంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయురాలు మీనా, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు సుశీల, స్వప్న, రేణుక, సుజాత, అంజలి, సత్యలక్ష్మి, శమంత, ఆశ వర్కర్లు అంజలి, లలిత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుపై చిత్తశుద్ధిలేని రాష్ట్రప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**హత్నూర, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చినహామీ మోసపూరితమని హత్నూర మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షులు పండుగ రవి కుమార్ ఆరోపించారు. శుక్రవారం హత్నూరలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధ్యంకాని హామీ అయినప్పటికీ అమలుచేస్తామంటూ రాష్ట్రంలోని బిసిలకు సిఎం రేవంత్‌రెడ్డి మభ్యపెడుతూ మోసగించారని ఆయన అన్నారు. 42శాతం రిజర్వేషన్లు బిసిలకు కల్పించాలనే బిల్లుపై, రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని ఆయన ఆరోపించారు. సమావేశంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంజారాలను కించపరుస్తున్నవారిపై కఠినచర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న లంబాడీల రిజర్వేషన్ అంశాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఉద్దేశపూర్వకంగా తెలంగాణ లంబాడీల (బంజార)లపై అనుచిత వాక్యలు చేస్తూ, భాష, వేషధారణ, పండుగలు, సంస్కృతీ సంప్రదాయాలను కించపరిచేలా మాట్లాడుతున్న తుడందెబ్బ నాయకులు మైపతి అరుణ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్‌చేసి కఠినచర్యలు తీసుకోవాలని లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్‌కుమార్‌జాదవ్ డిజిపి శివధర్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం డిజిపిని మర్యాదపూర్వకంగాకలిసి ఫిర్యాదుచేశారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే

## సిఎంను వదిలిపెట్టం : బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
బీసీలపై సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ది ఉంటే నిజమైన జీవోలు తీసి ఉండేవారని మాజీ ఎంపిపి ఒగ్గు బాలమల్లు, మాజీ వైస్ ఎంపిపిలు కీసర పాపయ్య, వేణుగోపాలచారి, బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం వారు మాట్లాడుతూ, బీసీలను ముంచడానికే చిత్తశుద్ది లేని జీవోలు తీస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిర్వహించలేక బీసీల రాగంతో సిఎం రేవంత్‌రెడ్డి కాలం గడుపుతున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీల మాయలాగానే బీసీలను మాయచేస్తున్నారని వాపోయారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ ఇవ్వకుంటే నిన్ను వదిలిపెట్టేది లేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అన్నగోని పరశురాములు, సత్యం, శిలాపురం రాజు, బూరుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను మోసం చేస్తున్న ఘనత సిఎందే

ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ముదిరాజ్‌లతో పాటు బీసీలపైన వివక్షతోనే సిఎం రేవంత్‌రెడ్డి కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతూ బీసీలను ముదిరాజ్‌లను అయోమయానికి గురిచేస్తున్నాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నేత జంగిటి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం నిరసన తెలిపి మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చకుండా..చేప పిల్లలు పంపిణీ చేయకుండా మోసం చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట మమ అనిపించుకోవడానికి అతి ఉత్సహంతో జీవోలు ఇస్తూ బీసీ లను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీసీలను అణగ దొక్కడానికే సిఎం రేవంత్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ది ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పై కేంద్రాన్ని ఒప్పించి ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాడిచర్ల టైగర్ సతీష్, మేడికాయల వెంకటేశం, సుతార్ రాజు, జిల్లెల సుధాకర్, సిద్దరబోయిన శ్రీనివాస్, శిలాపురం రాజు, పడిగె లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిసిలపై బిజెపికి చిత్తశుద్ది లేదు

13న జిల్లా బంద్‌కు బిఆర్ఎస్ పిలుపు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**


మాధవరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

బీసీల 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం అన్యాయని...మా వాట మేము అడుగుతున్నామే తప్ప ఇతరుల వాట అడగడంలేదని బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యానారాయణ గౌడ్, ముదిగొండ శ్రీనివాస్, ఆకుల ప్రశాంత్, బత్తుల చంద్రం, పర్శ రాములు, పల్లెపు పవన్, నవీన్‌గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్న బుట్టం మాధవరెడ్డి దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిజెపి పార్లమెంటులో బీసీ బిల్లును పెట్టకుండా అడ్డుకుంటుం దని బిసిలపై చిత్తశుద్ది లేదన్నారు. బిజెపికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ది ఉన్నా వెంటనే పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పిం చాలన్నారు. ఈనెల 13న సిద్దిపేట జిల్లా బంద్‌కు పిలుపునివ్వడం జరిగిం దన్నారు. బంద్‌లో వ్యాపారులు, విద్య సంస్థలు స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాజేష్, శేఖర్, మహేష్, అరవింద్‌యాదవ్, చింటూ, ఇమ్రాన్, హరీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు


మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**మునిపల్లి, అక్టోబరు 10(ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇబ్రహిం పూర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన ఆక్రమ్, గొల్ల రాజు, మోహిద్దీన్‌లకు మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ప్రత్యేక చొరవతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించి అభివృద్ది పను లకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ది పనులను చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.

## బుధేరా చౌరస్తాలో టిఆర్‌పి నాయకుల నిరసన

**మునిపల్లి, అక్టోబరు (ప్రభాతవార్త):** రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ హామీ ప్రకారం బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా మభ్యపెడుతూ మోసం చేయడానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో బంద్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలం బుదేరాలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌యాదవ్ మాట్లాడుతూ 9జిఓ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పి స్తామని చెప్పి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. జీవో ప్రకారం అసలు 42 శాతం రిజర్వేషన్ అమలేకాదని బీసీలు గమనించి సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో దయచేసి ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టుకోవద్దన్నారు. 41 శాతం రిజర్వేషన్ అమలు చేసేదాకా రాష్ట్రంలో నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు బీసీ మంత్రులు ఎమ్మెల్యేలు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగణ రాజ్యాధికార పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.


టిఆర్‌పి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# బిసిల రిజర్వేషన్లపై బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ది లేదు

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సూర్యవర్మ, దరిపల్లి చంద్రం


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్, బిజెపిలకు బీసీల పట్ల చిత్తశుద్దిలేదని ఆర్టీఏ(రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ) సభ్యులు, డీసీసీ బిసిసెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్య చంద్రవర్మ, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం మండిపడ్డారు, జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్దితో ముందుకుసాగుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ చేసిన చట్టాలకు బీసీ రిజర్వేషన్లకు ఉరితాడుగా మారిందని చెప్పారు. 2018లో గత ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కట్ ఆఫ్ చేయడం వల్లే రిజర్వేషన్లకు అడ్డంకిగా మారిందని తెలిపారు. గత ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు బీసీకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కృత నిశ్చ యంతో ముందుకు సాగుతుంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. ప్రజలు, బీసీ సంఘాల నాయకులు అమాయకులు కాదు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. పక్కా లెక్కలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే సర్కార్ లక్ష్యమన్నారు. బిఆర్ఎస్, బిజెపి బీసీ వ్యతిరేకులు బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి తీర అడ్డుకుంటున్నారని తెలిపారు. కేంద్రం చేతిలో ఉన్న బీసీ బిల్లును బిజెపియే నిలిపివేసిందన్నారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా అమోదించి గవర్నర్‌కు పంపితే ఎందుకు అమోదించడం లేదని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటై బీసీల నోటికాడి ముద్ద లాక్కున్నాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నాయిని నర్సింహ రెడ్డి, గరిపల్లి వెంకట్, ప్రసాద్, యాదగిరి, వరుణ్, బింగి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


చింతమడక జడ్పీ పాఠశాలలో బ్యూటీ వెల్నెస్, అప్పారెల్ సెంటర్లను ప్రారంభిస్తున్న డిఈవో

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

డిఇవో శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ఉన్నత పాఠశాలలో శుక్రవారం బ్యూటీ వెల్నెస్, అప్పారెల్ సెంటర్లను డీఈవో ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి దిశగా ముందడుగు వేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్‌లో స్వయం ఉపాధికి సిద్ధం కావాలన్నారు. టెన్త్‌లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాల న్నారు. కార్యక్రమంలో ఎంఈవో కొత్త రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.డి. అజీజ్, సత్తయ్య, రాందాస్, శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటస్వామి, మనీషా, శ్రీశైలం, ఇన్‌స్ట్రక్టర్లు గౌతమి, స్వామి, రేణుక, పోచయ్య, హరికృష్ణ, కిషోర్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో చెత్త తొలగింపు

**నారాయణఖేడ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని తహసీల్దార్ గ్రౌండ్‌లో దీపావళి పండుగ పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బంది ద్వారా చెత్తా చెదారం ఇలాంటి చెత్త లేకుండా పరిశుభ్రంగా చేస్తున్నట్లు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రౌండ్‌లో చుట్టుపక్కల పరిశుభ్రంగా చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పాత డీఎస్పి కార్యాలయం సమీపంలో మురికి కాలువలోని మురికినితీయించి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్‌లో వేయించే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది ద్వారా చేపడుతున్నామని ఆయన తెలిపారు. దశలవారీగా అన్ని వార్డుల్లోనూ మురికి కాలువలు చెత్తాచెదారం అన్ని తొలగించి పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు ఇచ్చారని ఆయన ఆదేశాల ప్రకారమే మున్సిపల్ సిబ్బంది ద్వారా శానిటేషన్ పనులు చేపడుతున్నట్లు అసలు తెలిపారు.

## విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు వెలికితీయాలని సూరారం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు పాఠాలను బోధించాలని సూచించారు. బడికి రాని పిల్ల లను గుర్తించి వారి తల్లితండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా చూడాల న్నారు. తెలుగు,ఆంగ్లం, గణితభాషలో ఎలా బోధించాలో వారికి మెలుకువలు నేర్పించాలన్నారు. వందశాతం హాజరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.

## వీల్‌చైర్ అందజేత

**చిన్నశంకరంపేట, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
మండల పరిధి చందాపూర్ గ్రామానికి చెందిన సాయిప్రసాద్ నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో పాటు, రెండు కాళ్లు కోల్పోయి మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు డా. శివనాయక్, రోటరీ క్లబ్ ఎన్ఎఫ్‌డబ్ల్యూ స్వచ్చంద సంస్థ చైర్మన్ వెంకట మురళి సహకారంతో శుక్ర వారం వీల్ చైర్‌ను అందించారు. సాయిప్రసాద్ వైద్య ఖర్చులకు సహాయం అందిస్తామని సానీక్ష ఫౌండేష్ అధ్యక్షుడు శివ తెలిపారు. కార్యక్రమంలో స్వచ్చంద సంస్థ సభ్యులు రాందాస్, కృష్ణ, రామక్రిష్ణ పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదాలపై వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ఎఎస్ఐ

## నిబంధనలు పాటిద్దాం..సురక్షితంగా ప్రయాణిద్దాం

-ఎఎస్ఐ గాలయ్య

**అల్లాదుర్గం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు తోలిపే సురక్షితంగా తమ ఇండ్లకు చేరుకోవచ్చని ఎఎస్ఐ గాలయ్య అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జాతీయ రహదారిపై వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించి తమ వాహనాన్ని రోడ్డుపై తేవాలని, కారు చోదకులు సీటు బెల్టును ధరించా లన్నారు. లైసెన్సులు ఉన్న వారే వాహనాలను తోలాలన్నారు. వాహనాలకు సంబంధించి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రాంగ్ రూట్‌లో, మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. సామర్థ్యాధినిక మించి వాహనా లపై ప్రయాణించవద్దన్నారు. మైనర్లకు వాహనలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలతో రోడ్డెక్కితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం



గ్రామ విధుల్లో ఓటరు చైతన్య కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**పటాన్‌చెరు, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట, హైదరాబాద్ జాతీయ సేవా పథకం చైర్మన్ ప్రొఫెసర్ కె.పద్మా వతి, యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.నరసింహులు, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్‌రావు ఆధ్వర్యంలో 7రోజుల ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం పటాన్‌చెరు మండలం ఐనోల్, పెద్దకంజర్ల గ్రామా లలో రెండవ రోజు శుక్రవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐనోల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యోగాసనాలతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమాలను ప్రారంభించారు. ఐనోల్, పెద్దకంజర్ల గ్రామాలలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని వీధి వీధినా తిరుగుతూ ఓటు ప్రాముఖ్యతను వివరిం చారు. ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు. నిజాయితీగా ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పట ిష్టం చేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా పెద్దకంజర్ల వార్డు కార్యాలయం ఆవరణలో కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రము చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారిని అనిత పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కొత్తోళ్ల కొమురయ్య అనారోగ్యంతో అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలకు ఎల్లప్పుడూ నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఆయనతో పాటు బొమ్మ యాదగిరి, తుప్పతి స్వామి, తుప్పతి ప్రభాకర్, కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

# నారాయణఖేడ్‌లో రోడ్లు అధ్వానం

నిద్రమత్తులో అధికారులు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు.. ఆదమరిస్తే అంతే సంగతులు..

**నారాయణఖేడ్, అక్టోబరు 10 ప్రభాతవార్త**
అభివృద్ధి పేరిట హడావిడి కనీస మరమ్మతులకు నోచుకోని ఖేడ్‌లోని రోడ్ల ప్రస్తుత పరిస్థితి ఇది..నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే రోడ్డే అది..నగరం నడిఒడ్డున గుంతల మాయంగా మారిన స్పాట్ కూడా అదే. సమస్య చిన్నదే అనుకున్నారో ఏమో అటుగా ప్రయాణించే వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్న పరిస్థితి పట్టణంలోని బస్ స్టాండ్‌తోపాటు, నారాయణఖేడ్‌లోని అనేక చోట్ల గుంతలతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురైతున్నారు. గుంతల మయంగా మరీనా రోడ్డు పై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పేరిట హడావిడి చేసే సంబంధిత శాఖ అధికారులు నెలలు గడుస్తున్నా గుంతల మయంగా మారీనా రోడ్డుకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాల రద్దీతో ప్రయాణించే ప్రధాన రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారక ముందే వాహనదారులకు మాత్రం అవస్థలు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు మాత్రం అదమర్చి నడిపిస్తే ప్రమాదాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఈ రోడ్డుపై పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి.
ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులతో ప్రయాణికుల ఇక్కట్లు తొలగించి సమస్య పరిష్కరిస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు నారాయణఖేడ్ పట్టణ, పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.


నారాయణఖేడ్‌లో గుంతలమయంగా ఉన్న రోడ్లు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## మందపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎపిఎం క్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రాజయ్య అన్నారు. మండల పరిధిలోని మందపల్లిలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే మద్దతుధర లభిస్తుందన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ధాన్యాన్ని కల్లాల వద్దనే మంచిగా అరబెట్టికొని కొనుగోలు కేంద్రాలకు తేవా లన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ. 2369 మద్దతు ధర అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీసీ అనంద్, వీఓలు జ్యోతి,రాణి, విఓఎలు మమత, విజయ, ఏఈవో శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి భవాని, రైతులు పాల్గొన్నారు.

**రాయపోల్ మండలంలో...**


రాయపోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్ అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు తిమ్మక్కపల్లి, మంతూర్, అనాజిపూర్, చిన్నమాసన్‌పల్లి, కొత్తపల్లి, పెద్ద అరేపల్లి, వడ్డేపల్లి, ఎల్కల్ తదితరగ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ క్రిష్ణమోహన్, ఎంపీడీవో జమ్లానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి ధర 2389, బి గ్రేడ్ ధాన్యానికి ధర 2369గా కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమం లో ఏపిఎం యాదగిరి, ఆర్ఐ రాజమల్లు,సీనియర్ అసిస్టెంట్ మోతాబ్ అలీ, ఏఈవోలు రజిత, సీసీలు నాగరాజు, కుమార్, రోజా, అంజమ్మ, వివోఏలు మల్లేశం, నర్సింలు, సుభద్ర, నరేందర్‌రెడ్డి, విజయ, భాను, లావణ్య, రేణుక, బిక్షపతి, శోభ, మండల కోశాధికారి సౌందర్య పాల్గొన్నారు

**మర్కుక్ మండలంలో...**


ఎర్రవల్లిలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మర్కుక్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శివారు వెంకటాపూర్, ఎర్రవల్లి, అంగడికిష్టాపూర్ గ్రామాల్లో శుక్రవారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, ఐకెపి ఏపిఎం గిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.గ్రేడ్-ఏ రకం క్వింటాల్‌కు రూ.2,389, సాధారణ రకం రూ.2,369, సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు, ఐకెపి సిసిలు కవిత, విజయ, ఏఈఓలు విష్ణు, క్రాంతి, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జగదేవ్‌పూర్ ఏవో వసంతరావు

**జగదేవ్‌పూర్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):** రైతులు పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్, చాట్లపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వసంతరావు, ఏఈఓ కృష్ణమూర్తి, వివిధ పార్టీల నాయకులు సుధాకర్‌రెడ్డి, దయానంద్‌రెడ్డి, ఎల్లారెడ్డి, తీగుల్ గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, పరమేశ్వరమ్మ, ఐకెపి సిబ్బంది రేణుక, కల్పన, రజిత, రమేష్, ఏపిఎం నర్సయ్య, సిసి బాలకిషన్, వివోఏ సుదర్శన్, గ్రామైక్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రేణుక, కళ్యాణి పాల్గొన్నారు.

**దర్పల్లిలో...**


దర్పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధి ధర్పల్లిలో ఐకెపి కేంద్రం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీసీ యశోద శుక్రవారం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి సిద్దిరాంరెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కుమ్మరి ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయపోల్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు అనాజీపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రాయపోల్ మండల విద్యుత్ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయపోల్, అనాజీపూర్ సబ్‌స్టేషన్లలో మెయింటనెన్స్‌లో భాగంగా రాయపోల్, కొత్తపల్లి, తిమ్మక్కపల్లి, అనాజీ పూర్, మంతూర్ గ్రామాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకారించాలని ఆయన కోరారు

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందోల్, జోగిపేట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు, గ్యాస్ ప్రమాదాలు, ప్యాక్టరీలలో జరిగే ప్రమాదాల నుంచి ఎలా నియంత్రించాలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఫైర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు రమాదేవి, భాస్కర్, సూర్యారావు, ఎలీషా కవిత, విజయ, అరుణ, రాజు, విద్యార్థులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించండి

**-ప్రిన్సిపాల్‌కు అధ్యాపకుల వినతి**



ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్నకు వినతిపత్రం అందచేస్తున్న అధ్యాపకులు

**మనూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న తమకు గత ఏడాది 4నెలలు, ఈసంవత్సరం 5నెలలుగా వేతనాలు అందించకుంటే ఎలా అని అధ్యాపకులు ప్రశ్నించారు. తమకు అందాల్సిన 9నెలల బకాయి వేతనాలు ఇప్పించి సమస్యను పరిష్కరించాలంటూ కళాశాల అతిథి అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ఎస్,లక్ష్మీప్రసన్నకు వినతిపత్రం అందచేశారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో విజేతలు



వెయిట్ లిఫ్టింగ్‌లో విజేతలుగా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**మునిపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి అండర్17 వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో మునిపల్లి ఆదర్శపాఠశాలకు చెందిన అభినయ్ 55కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో మొదటిస్థానం సాధించగా, వినయ్ 52కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో రెండవ స్థానం, వంశీ 45కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో ద్వితీయస్థానం సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికా, సిబ్బంది వారిని అభినందించారు.

## ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్



వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌చారి

**కొల్చారం, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. కొల్చారం మండలపరిధిలోని సంగాయిపేటగ్రామంలో మంజీరాసొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి, సొసైటీసంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, గ్రామ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాల్లో విక్రయించుకోవాలని ఏగ్రేడ్ రకానికి 2389రూపాయలు. బిగ్రేడ్ రకానికి 2369రూపాయలు క్వింటాలుకు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలుకు 500రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్ మండల వ్యవసాయ అధికారుల ధ్రువీకరణపత్రాలు తేవాలని ఆయన తెలిపారు. రైతులు విక్రయించిన ధాన్యానికి మూడునుండి నాలుగు రోజుల్లో ప్రభుత్వం నేరుగా రైతులఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, సంజీవరెడ్డి, గుట్టమీద వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నరసంహారెడ్డి, గోనాల్‌రెడ్డి, కథల మల్లయ్య, రాజిరెడ్డి, సిఈఓ కుమార్‌రాజు, సొసైటీ డైరెక్టర్లు మల్లికార్జున్, యాదగిరి, మల్లయ్య, పెంటయ్య మంగల నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ -వడక్‌పల్లి పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**అమీన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
కొత్త విద్యుత్ సర్వీసులు ప్రారంభించడానికి, లైన్ కింద ఉన్న చెట్టు కొమ్మలను తొలగించడానికి, కొత్తలైన్లు లాగడానికి శనివారం తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఎఈ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కిష్టారెడ్డిపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ బీరంగూడ ఫీడర్ మీదుగా ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు కిష్టారెడ్డిపేట్ గ్రామం, మల్లారెడ్డి కాలనీ, ఇక్రిశాట్ కాలనీ, ఉస్కబవీ, బీరంగూడ, వందనపూరి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. సుల్తాన్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ వడక్‌పల్లి ఫీడర్ మీదుగా మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు వడక్‌పల్లి, జానకంపేట, బొమ్మనకుంట, కళ్యాణ్ ఎస్టేట్స్, రెయిన్‌బో బూమ్, రామేశ్వరంబండ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేయడం జరుగుతుందని, విద్యుత్ సిబ్బంది పనులకు సహకరించాలని సంబంధిత కాలనీవాసులను విద్యుత్‌శాఖ ఎఈ రామకృష్ణ కోరారు.

# రహదారి పరిధిలో ఆధునిక జంక్షన్

**-1.50 కోట్లతో మండే మార్కెట్, గ్రీన్ ఫీల్డ్, పటేల్‌గూడ జంక్షన్ లో అభివృద్ధి**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
**-మహనీయుల విగ్రహాలు జంక్షన్‌లో ఏర్పాటు**
**-ట్రాఫిక్ ఇబ్బందుల నివారణకు మెరుగైన రహదారి సదుపాయం**




ప్రధాన జంక్షన్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు

**అమీన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు 68కోట్ల రూపాయలతో చేపట్టిన 100 ఫీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్‌ఫీల్డ్ జంక్షన్, పటేల్‌గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లను ఒకకోటి 50లక్షల రూపాయలతో అభివృద్ధిచేయనున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్, మాజీ ఎంపిపి దేవానంద్, రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ అధికారులతోకలిసి కూడళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గత ప్రభుత్వ హయాంలో బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణకోసం 68కోట్ల రూపాయల కేటాయించి.. 100ఫీట్ల రహదారిగా విస్తరించడం జరిగిందని తెలిపారు. రహదారి పరిధిలోని మండే మార్కెట్, గ్రీన్‌ఫీల్డ్ జంక్షన్, పటేల్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ జంక్షన్ల అభివృద్ధికి ఒకకోటి 50లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రీన్‌ఫీల్డ్ జంక్షన్‌లో శివాజీ విగ్రహం, పటేల్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ జంక్షన్‌లో మహాత్మాగాంధీ విగ్రహాలను సొంతనిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలూనాయక్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం డిఈ వెంకటరమణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించాలి

**-కలెక్టర్‌ను కోరిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



నిర్వాసితులతో సమావేశమయిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**కంది, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సంగారెడ్డి-మదీనాగూడ జాతీయ రహదారి విస్తీర్ణంలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులతో మండల కేంద్రమైన కందిలో శుక్రవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి నేషనల్ హైవే అధికారులతో కలసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సంగారెడ్డి-మదీనాగూడ జాతీయ రోడ్డు విస్తరణ కేంద్రప్రభుత్వం పరిధిలో ఉందని, రాష్ట్రపరిధిలో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి పరిష్కరించేవాడినన్నారు. 1956లో ల్యాండ్ యాక్ట్ వచ్చిందని, అంతకుముందే నిర్వాసితులకు ఇక్కడ ఇళ్లు ఉన్నట్లు గుర్తుచేశారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి మానవతాదృక్పథంతో నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఉందని జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు సూచించారు.

## కబ్జాకు గురైన నాలాను పరిశీలించిన అధికారులు



కబ్జాకుగురైన నాలాను పరిశీలిస్తున్న ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
కబ్జాకు గురైన జహీరాబాద్ పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న వాగును జాగో తెలంగాణ అధ్యక్షులు రాములు నేత ఫిర్యాదు మేరకు శుక్రవారం మున్సిపల్ కమిసనర్ డి.సుభాష్‌రావుదేశ్‌ముఖ్ సూచనల మేరకు ఇరిగేషన్ ఎఈ, ఇంజనీర్లు పరిశీలించారు. వాగు కబ్జాకుగురైనట్లు గుర్తించిన అధికారులు కబ్జాదారుల చెరనుంచి వాగును కాపాడుతామని, వర్షపునీరు బ్రిడ్జి కింద నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రజలకు హామీ చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ ఎఈ, ఇరిగేషన్ ఎఈ జానకి రామ్, నాయకులు పి.రాములు నేత, సుధీర్ బండారి, సిపిఐ నాయకులు నర్సింలు, కాలనీవాసులు ఉన్నారు.

## పెచ్చులూడుతున్న మండల ప్రజాపరిషత్ భవనం



ప్రజాపరిషత్ భవనం పెచ్చులూడిన దృశ్యం

**గుమ్మడిదల, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలంలో సుమారు ..60లక్షల సిఎస్ఆర్‌నిధులతో నిర్మించిన మండల ప్రజాపరిషత్ భవనం ఇప్పుడేచీలిపోతోంది. సంవత్సరం కూడా పూర్తికాకముందే గోడలుతడిసి, పెచ్చులు ఊడిపడుతూ, వర్షంపడితే లోపలకే నీరుకారడం మండలప్రజల్లో ఆగ్రహంరేపుతోంది. ప్రజలసౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం నాణ్యతపై పెద్ద ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ స్థాయిలో నిధులు ఖర్చుచేసినా భవనం బలహీనంగా ఉండటం నిర్మాణంలో నాణ్యతా లోపం, పర్యవేక్షణానిర్లక్ష్యం ఉన్నాయని సూచిస్తోంది. స్థానికులు మండిపడుతూ, ఇంతడబ్బు వెచ్చించినా, ఏడాదికి మించి భవనం నిలవకపోవడం అవమానం. ఇలాంటి నిర్లక్ష్యంపై విచారణజరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్‌చేస్తున్నారు. వర్షం మొదలయినప్పుడల్లా భవనంలోపలికి నీరుచేరి పనులకు అడ్డంకులు ఎదుర్కొంటుండటంతో, ఇది ప్రజాడబ్బుల దుర్వినియోగానికి మరో ఉదాహరణగా మారిందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నపాటి మరమ్మతులు ఏవైనా ఉంటే చేసి ప్రజలసొమ్ము కాపాడాలని నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి ఆర్థికసాయం

**రామాయంపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధి రెండోవార్డ్ కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌కార్యకర్త కొత్తపల్లి సిద్ధరాములు క్యాన్సర్‌తో బాధపడుతుండగా శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆయనను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలమేరకు వారికి రూ.50వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు చౌదరి సుప్రభాత్‌రావు, గజవాడ నాగరాజు, సరాపు యాదగిరి, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన ధాన్యంతో రైతులు ఆర్థికాభివృద్ధిచెందండి



ధాన్యం కోనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన దుర్గాగౌడు, రైతుల దృశ్యం

**కౌడిపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టించి వనకాలం పండించిన నాణ్యమైన ధాన్యంను ప్రతి రైతు ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలుకేంద్రాలలో విక్రయించి, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని మహమ్మద్‌నగర్ సొసైటీ సిఈవో దుర్గాగౌడు పేర్కొన్నారు. శుక్రవారం మహమ్మద్‌నగర్‌సొసైటీ ఆధ్వర్యంలో ఆరుకేంద్రాలైన తునికి, మహమ్మద్‌నగర్, కన్నారం, దేవులపల్లి, పాంపల్లి, బురుగడ్డ, కంచెన్‌పల్లి తదితర గ్రామాల్లో వరి కొనుగోలుకేంద్రాలను సిఈవో దుర్గాగౌడు చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈయేడు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 'ఏ'గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2389/-లు, 'బి'గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2369/-లు కాగా, సన్నరకం వరికి అదనంగా రూ.500/-లు బోనస్‌ను ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ సొసైటీ సిఈవో దుర్గాగౌడుతోపాటు ఆయాగ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుహెచ్‌లో సైబర్‌నేరాలపై అవగాహన

**పుల్‌కల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సుల్తాన్‌పూర్ జెఎన్‌టియుహెచ్ ఇంజనీరింగ్‌కళాశాలలో సైబర్‌దాడులు, ఆన్‌లైన్‌భద్రతపై జిల్లా పోలీసుకార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్‌పి పరితోష్‌పంకజ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫిషింగ్, డేటా దొంగతనం, ఐడెంటిటీఫ్రాడ్, రాన్స్‌వేర్, సోషల్‌మీడియా మోసాలులాంటి సైబర్ నేరాలపట్ల జాగ్రతలగురించి వివరించారు. తెలంగాణ కల్చరల్‌వింగ్ సభ్యులు డ్రగ్స్, సైబర్‌దాడులపై ప్రజల్లో అవగాహన పెంపొందేలా ఆలపించిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఈసిఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ వి.రాజనేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్లను కూలుస్తున్నారు-న్యాయం చేయండి

**-ఎమ్మెల్యే మాణిక్‌రావుతో ఐడిఎస్‌ఎంటి కాలనీవాసులు**




ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందచేస్తున్న ఐడిఎస్‌ఎంటి కాలనీవాసులు

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ఐడిఎస్‌ఎంటి కాలనీలోని 158 సర్వే నంబర్‌లోని తమ ఇంటి జాగాలను, ఇళ్లను కొందరు గత వారం రోజులుగా కూలుస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం సదరు ప్లాట్లను జహీరాబాద్ పురపాలక సంఘం వారు ఎల్‌పి నంబర్ 159/1989 నిర్దేశించిన రుసుమును చెల్లించి కొనుగోలు చేశామన్నారు. సదరు కాలనీలో ప్రభుత్వపరంగా మురుగుకాల్వలు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. ప్రయివేటు వ్యక్తులు వచ్చి సదరు 10 ఎకరాల భూమి తమదని, కోర్టు తమకు ఉత్తర్వులు ఇచ్చిందని, రహదారులు, మురుగుకాల్వలను, మంజీరానీటి పైపులను పోలీసు బందోబస్తుతో ధ్వంసంచేస్తూ తమ ప్లాట్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గతంలో పురపాలకసంఘం వారు ఇచ్చిన భూమిని ఇప్పుడు ఎవరో వచ్చి ఆభూమి తమదని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. బాధితుల ద్వారా వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు ఫోన్‌లో సమస్యను వివరించారు. బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, నాయకులు వెంకటేశంగుప్తా, నరసింహారెడ్డి, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల కోసం ఆసుపత్రి ముందు నిరసన



వేతనాల కోసం ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

**రామాయంపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద మౌనప్రదర్శన నిర్వహించారు. తమకు 10వ తారీకు లోపు వేతనాలు మంజూరుచేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వేతనాలు మంజూరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.

## రామాయంపేటలో బిసి సంఘం నాయకుల నిరసన



అంబేద్కర్ విగ్రహం ముందు బిసి సంఘం నేతల నిరసన

**రామాయంపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
రామాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని కొందరు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్ విగ్రహం ముందు బిసి సంక్షేమ సంఘం నాయకులు నిరసన వ్యక్తంచేశారు. పార్టీల కతీతంగా బిసిలంతా ఏకమై బిసి రిజర్వేషన్ అడ్డుకుంటున్న పార్టీలకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, జిల్లా నాయకులు పోచమ్మల గణేష్, సుంకోజు దామోదర్, అల్లాడి వెంకటి, వినయ్‌సాగర్, పిట్ల శ్రీశైలం, పచ్చుంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలు




కరాటే పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**సదాశివపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
సదాశివపేట విజ్ఞాన్ మోడల్ పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 విభాగంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పోటీలకు నిర్వాహకులుగా పిడి సతీష్‌గౌడ్ నిర్వహించగా, ఈపోటీలకు అబ్జర్వర్‌లుగా పిడిలు రాజశేఖర్, అమృత్, చందర్, ప్రశాంత్‌గౌడ్ నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి సుమారు 250 మంది బాలబాలికలు కరాటే పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు రిఫరల్‌గా ఇంటర్నేషనల్ రిఫర్ సి చందర్ మోహర్ సంగారెడ్డి మరియు కె.శంకర్‌గౌడ్ మాస్టర్ సదాశివపేట, మెదక్‌కు చెందిన నాగేష్ జడ్జిగా మహేష్ దత్తాత్రేయ, చారి, దినకర్, మల్లేశం, రంజిత్, సిద్ధుస్వామి, సమీర్, భాగ్యరాజ్ నిర్వహించడం జరిగింది. పోటీలలో మొదటిస్థానం సాధించిన విద్యార్థినీవిద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి 24 మంది పాల్గొనడం జరిగింది..

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు

**కొండాపూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
కొండాపూర్ మండల కేంద్రానికి చెందిన టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు షాబుద్దీన్ మైబలి ఆధ్వర్యంలో 30 మంది బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా మైబలి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్నిగ్రామాల్లో సర్పంచ్, ఎంపిటిసి జడ్పిటిసిస్థానాలను గెలిచితీరుతామని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కారా మోహన్, సారా శోకిత్‌అలీ, నైకోటీ అబ్దుల్, నైకోటి ఖాజామియా, మాజీ ఎంపిటిసి నర్సింహ్మారెడ్డి, ప్రభుదాస్, శివ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నైకోటి మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## వరితెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-కెవికె శాస్త్రవేత, డిఎఓలు సూచన**



పోలాలను పరిశీలిస్తున్న కెవికె శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్, డిఎఓ దేవకుమార్, ఎడిఎ పుణ్యవతి తదితరలు

**కౌడిపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా వరిపైరుకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తమై వ్యవసాయాధికారులు, కెవికె శాస్త్రవేత్త రవి కుమార్‌ల సూచనలు,సలహాలతో క్రింసంహార మందులను పిచికారి చేసుకొని వరిపంటనుకాపాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి దేవకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని భుజిరంపేట, కన్నారం గ్రామాల్లో రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో కెవికె శాస్త్రవేత్త రవికుమార్, ఎడిఎ పుణ్యవతిలు సందర్శించి, వరికి సోకే వ్యాధులపట్ల రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీరితోపాటు కౌడిపల్లి వ్యవసాయాధికారి స్వప్న జాదేవ్, వ్యవసాయ విస్తీరణ అధికారి స్రవంతి, రైతులు కృష్ణారెడ్డి, వడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**కొమురవెల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మర్రిముచ్చాల గ్రామానికి చెందిన సాంద్రానంద స్వామి కుమారుడు శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు గౌరిభట్ల శ్రీనాథశర్మ పరమపదించారని తెలుసుకొని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లె రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయనవెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.